

గురువారం 30 జూలై 2026 పేజీలు : 8


# అర్జున్ గుట్టలో వరద పరిస్థితులపై కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలన



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కోటపల్లి మండలంలోని అర్జున్ గుట్ట, ప్రాణహిత నది పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ బుధవారం సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. వరద ప్రభావంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అర్జున్ గుట్ట సమీపంలోని ప్రభుత్వ పాఠశాల భవనం, పాత ఇండ్లను పరిశీ లించిన కలెక్టర్, పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటాన్ని గమ నించి విద్యార్థులు, గ్రామస్థుల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకో వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణహిత నది,లోతట్టు ప్రాంతాలు, వరద నీటిలోకి వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు.

# కడెం ప్రాజెక్టును పరిశీలించిన నీటిపారుదల ఉన్నతాధికారులు





అధిక వర్షాభావంతో ప్రాజెక్టు నీటి ఫ్లో తో పాటు మిషనరీ సందర్శన

అప్రమత్తంగా ఉండాలని సిఇ ఎస్ సి జగదీష్, రాజేంద్ర ప్రసాద్ ల ఆదేశాలు

# దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత బీఎంఎస్ లక్ష్యం

## రాంచీ బీఎంఎస్ అఖిల భారత కార్యవర్గ సమావేశంలో పలు కీలక తీర్మానాలు



జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో జరుగుతున్న భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అఖిల భారత కార్యవర్గ సమావేశాల రెండో రోజు దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రతకు సంబంధించిన పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ అల్లూరి తెలిపారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులకు నెలకు కనీస వేతనంగా 26 వేలను అమలు చేయాలని, వేతనాలను కాలానుగుణంగా సవరించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సమావేశం తీర్మానించింది.



# రీ-మెడికల్ పరిశీలించాలని సింగరేణి యాజమాన్యానికి సూచన

మెడికల్ బోర్డుపై ఏఐటీయూసీ వాదనకు స్పందించిన ఆర్ఎల్సీ

ఆగస్టు 6లోగా సమస్యలు పరిష్కారం కాకపోతే ఆగస్టు 16 నుంచి అన్ని సంఘాలతో కలిసి నిరవధిక సమ్మె

ఏఐటీయూసీ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్

**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసుపై హైదరాబాద్‌లో కేంద్ర కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ (ఆర్ఎల్సీ) డా. సస్వతీ రాథ్ సమక్షంలో రెండో విడత చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో సమ్మె నోటీసులో తెలిపిన ప్రధాన డిమాండ్లపై ఏఐటీయూసీ ప్రతినిధులు, సింగరేణి యాజమాన్యం తమ వాదనలు వేరు వేరు గా వినిపించాయి. ఏఐటీయూసీ తరఫున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి ఎం. రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు కె. వీరభద్రయ్య, వై.వి. రావు, ఎం. సమ్మయ్య లు పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం తరఫున డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) బి. రాజగోపాల్ హాజరయ్యారు. సమ్మె నోటీసులో ప్రధాన డిమాండ్‌గా ఉన్న మెడికల్ బోర్డు అంశంపై యాజమాన్యం ఇప్పటికే మెడికల్ బోర్డు నిర్వహించినట్లు ఆర్ఎల్సీకి వివరించింది. అయితే, ఆ మెడికల్ బోర్డు ద్వారా పరీక్షించిన కార్మికులను పారదర్శకంగా ఫిట్ లేదా అన్‌ఫిట్‌గా ప్రకటించకపోవడంతో అనేక మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏఐటీయూసీ వాదించింది. అలాగే, మెడికల్ బోర్డు ప్రక్రియలో పారదర్శకత లేకపోవడం వల్ల కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఏఐటీయూసీ వాదనలను పరిశీలించిన అసిస్టెంట్ లేబర్ కమిషనర్ డా. సస్వతీ రాథ్ స్పందిస్తూ, ఈ నెల 17, 18 తేదీల్లో మెడికల్ బోర్డు ఎదుట పరీక్షలకు హాజరైన కార్మికులకు రీ-మెడికల్ పరీక్ష నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని సింగరేణి యాజమాన్యానికి సూచించారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి వివాదాలకు తావులేకుండా మెడికల్ బోర్డులను క్రమం తప్పకుండా నిర్వహించాలని, పారదర్శక విధానాలను అనుసరించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, తదుపరి చర్చలకు ముందే సింగరేణి యాజమాన్యం, ఏఐటీయూసీ



వి. సీతారామయ్య కొరిమి రాజ్ కుమార్

మధ్య ద్వైపాక్షిక సమావేశం నిర్వహించి సమ్మె నోటీసులో పేర్కొన్న అన్ని డిమాండ్లపై సానుకూలంగా చర్చించాలని ఆదేశించారు. ఆ సమావేశంలో జరిగిన చర్చల నివేదికను తదుపరి విచారణ సందర్భంగా సమర్పించాలని సూచించారు. ఇరు పక్షాలు పరస్పర చర్చల ద్వారానే సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించే దుకు కృషి చేయాలని ఆర్ఎల్సీ సూచించారు. తదుపరి విచారణ కు నిర్ణయాధికారం కలిగిన అధికారిని సింగరేణి యాజమాన్యం తప్పనిసరిగా హాజరుపరచాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ఆగస్టు 6, 2026 ఉదయం 11 గంటలకు వాయిదా వేస్తున్నట్లు అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ప్రకటించారు. చర్చలు ముగిసిన అనంతరం ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఆగస్టు 6న జరిగే చర్చల్లో సమ్మె నోటీసులో పేర్కొన్న సమస్యలకు యాజమాన్యం సానుకూల పరిష్కారం చూపకపోతే ఆగస్టు 16 నుంచి సింగరేణిలోని అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

# భారీ వర్షాలపై అప్రమత్తమైన పోలీసులు.. వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన

మంచిర్యాల రాళ్లవాగును సందర్శించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అప్రమత్తమైంది. మంచిర్యాల జోన్ పరిధిలోని పాత మంచిర్యాల ప్రాంతంలోని రాళ్లవాగును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భారీ వర్షాలకు రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాత మంచిర్యాల ప్రాంతానికి రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర ప్రాంతాలను పూర్తిగా మూసివేసి, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని, మరికొన్ని ప్రాంతాల్లో రాకపోకలను పూర్తిగా నిలిపివేశామని చెప్పారు. పోలీసులు సూచించిన ట్రాఫిక్ మళ్లింపులను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని, వర్షాకాలంలో భద్రతకే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా కోటపల్లి, నీల్వాయి ప్రాంతాల వైపు ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైతే ఎస్డీఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలను మోహరించేందుకు



సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో శిక్షణ పొందిన సుమారు 30 మంది సిబ్బంది అత్యవసర సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు .గత ఏడాది వరదల సమయంలో నీటిలో చిక్కుకున్న గ్రామాల ప్రజలను బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించి విజయవంతంగా సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించేందుకు పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ పరిశీలనలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# గురుపౌర్ణమి సందర్భంగా వేద పండితులకు బీజేపీ నాయకుల ఘన సత్కారం



**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):**గురుపౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ముల్కల గాయత్రి విశ్వకర్మ శారద దేవి వేద పాఠశాలలో బుధవారం వేద పండితులకు ఘనంగా సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ప్రధానాచార్యులు చంద్రమౌళీశ్వర స్వామితో పాటు వారి కుమారులు విశ్వంభర శర్మ, పవన్ శాస్త్రి, విజయ శర్మలను పూల మాలలు, శాలువాలతో సన్మానించి గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. గురువుల సేవలు సమాజానికి మార్గదర్శకమని, భారతీయ సంస్కృతి పరిరక్షణలో వేద పండితుల పాత్ర ఎంతో గొప్పదని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోటపలుకుల తిరుపతి, బీజేపీ జిల్లా ఎండోమెంట్ కమిటీ కన్వీనర్ శ్రీమన్నారాయణ, గర్మిళ్ల జోన్ అధ్యక్షుడు అమీర్ శెట్టి రాజు, గర్మిళ్ల మహిళా మోర్చా అధ్యక్షురాలు బైరం లక్ష్మి, కానగంటి రేవతి, బీజేవైఎం మండల నాయకుడు మామిడాల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రిలో ఎన్‌సీడబ్ల్యూప ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్.



**మందమర్రి, జూలై 29(ప్రజాజ్యోతి ):** సింగరేణి మందమర్రి ఏరియాకు చెందిన ఎన్‌సీడబ్ల్యూఏ (ఎన్సిడబ్ల్యూఏ ) ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికన క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్‌ను బుధవారం స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించారు.ఏరియాలో మొత్తం 88 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 80 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.సింగరేణి నిబంధనల మేరకు సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా నిర్వహించిన కౌన్సెలింగ్‌లో 14 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించారు.క్వార్టర్ల కేటాయింపు ప్రక్రియను జీఎం జి.ఎల్.ప్రసాద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పర్సనల్ మేనేజర్ విజయ్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, ఈఈ (ఐఈడీ) కె. శ్యాంకుమార్, మేనేజ్‌మెంట్ ట్రైనీ (సివిల్) ఆర్. వీణ, పర్సనల్ విభాగం సిబ్బంది పాల్గొని కౌన్సెలింగ్, కేటాయింపు ప్రక్రియను పర్యవేక్షించారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సత్కారం




**జన్నారం,జూలై29(ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ పులుల దినోత్సవ సందర్భంగా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని జన్నారం డివిజన్లో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ అభివృద్ధిలో విశిష్ట సేవలు అందించిన అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. హైదరాబాదులోని దూలపల్లి తెలంగాణ ఫారెస్ట్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ అధికారి గోదారి లక్ష్మీనారాయణ,కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం ఫీల్డ్ బయాలజిస్ట్ జోగు ఎల్లం, తాళ్ల పేట వాచర్ లక్ష్మణ్, మల్యాల గ్రామ హెడ్ దోసండ్ల వెంకటేష్,లు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రము, నగదు బహుమతి అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఇందనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తో పాటు మిగతా వారిని మంచిర్యాల డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జన్నారం ఎఫ్డివో రామ్మోహన్ జన్నారం రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ తాళ్లపెట్ రేంజ్ అధికారి వికాస్ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో భక్తిని చాటి

అన్నదానం చేసి, ప్రతి ఏటా మందిరంలో అన్నదానం నిర్వహిస్తున్న వడ్డీ శ్రీనివాస్ రెడ్డి- మంజుల దంపతులు





**అదిలాబాద్ టౌన్,జూలై 29(ప్రజాజ్యోతి)** అదిలా బాద్ పట్టణం లోని మహలక్ష్మి వాడ సాయిబాబా మంది రం లో బుధవారం గురు పౌర్ణమి పురస్కరించుకొని వడ్డీ శ్రీనివాస్ రెడ్డి- మంజుల దంపతులు ఉదయం సాయినాధునికి దూప దీప నైవేద్యాలతో పూజించి బాబా ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మందిరంలో కాలనీవాసులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాబా ఆశీర్వాదంతో కాలనీవాసులు అందరూ బాగుండాలని, సాయినాథున్ని పూజించి, నమ్మిన వారికి ఎప్పు డూ మేలు జరుగుతుందని , సాయినాధుని కృపతో ప్రతి ఏటా కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేయడం చాలా ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ అన్నదానానికి కాలనీ వాసులు అందరూ వచ్చి అన్నదనాన్ని స్వీకరించాలని కోరారు. కాలనీవాసులు ప్రతి ఏట అన్నదానం నిర్వహిస్తున్న వడ్డీ శ్రీనివాస్ రెడ్డి మంజుల దంపతులకు సాయి నాధుని దయతో అంత మంచి జరగాలని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పంచాంగ కర్తలే హిందూ సమాజ మార్గదర్శకులు

### భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్

**మంచిర్యాల, 29, జులై (ప్రజాజ్యోతి):** గురు పౌర్ణమి సందర్భంగా చెన్నూరు పట్టణంలో ప్రముఖ పంచాంగ కర్త, జ్యోతిష్య పండితులు కోమ్మర దత్తాత్రేయ శర్మను భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ, పంచాంగ కర్తలు హిందూ సమాజానికి మార్గదర్శకులని అన్నారు. పంచాంగం అనేది కేవలం తిథులు, నక్షత్రాలు తెలిపే గ్రంథం మాత్రమే కాదని, భారతీయ సంస్కృతి, ఖగోళ విజ్ఞానం, ధార్మిక సంప్రదాయాలకు అద్దం పట్టే మహాగ్రంథమని పేర్కొన్నారు. పంచాంగం ద్వారా పండుగలు, వ్రతాలు, శుభముహూర్తాలు, ధార్మిక ఆచారాలు నిర్ధారించబడతాయని, సమాజానికి దిశానిర్దేశం చేసే గొప్ప సంప్ర దాయం పంచాంగ రచన అని అన్నారు. ప్రఖ్యాత పంచాంగ రచయి తలలో ఒకరైన కోమ్మర దత్తాత్రేయ శర్మ చెన్నూరు వాస్తవ్యులు కావడం జిల్లా ప్రజలకు గర్వకారణమని తెలిపారు. గురు పౌర్ణమి రోజున జ్ఞానాన్ని పంచే గురువులను ఎంతగా గౌరవిస్తామో, జ్ఞాన సంప్రదాయాన్ని పరిరక్షిస్తూ పంచాంగాలను రూపొందిస్తున్న పం చాంగ కర్తలను కూడా అంతే గౌరవించాల్సిన అవసరం ఉందన్నా రు. వారి నిరంతర కృషి వల్లే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు,



సనాతన ధర్మం తరతరాలకు సజీవంగా కొనసాగుతున్నాయని కొనియాడారు. అనంతరం కోమ్మర దత్తాత్రేయ శర్మను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని ఆయన అందిస్తున్న సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా ధార్మిక సెల్ జిల్లా కో-కన్వీనర్ పొన్నం లక్ష్మా గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఏతం శివకృష్ణ, కౌన్సిలర్ గర్రపెల్లి శాంత వెంకట నరసయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి కాయిత వెంకటేష్, భాజపా లీగల్ సెల్ జిల్లా జాయింట్ కన్వీనర్ మద్ది కార్తీక్, భాజపా నాయకులు ప్రసాద్, తుమ్మ చిరంజీవి, అడప శ్రీనివాస్, చకేటి శ్యామ్, చటారి వెంకటేష్, గణేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత బీఎంఎస్ లక్ష్యం

### రాంచీ బీఎంఎస్ అఖిల భారత కార్యవర్గ సమావేశంలో పలు కీలక తీర్మానాలు






**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** జార్ఖండ్ రాష్ట్ర రాజధాని రాంచీలో జరుగుతున్న భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అఖిల భారత కార్యవర్గ సమావేశాల రెండో రోజు దేశవ్యాప్తంగా కార్మికుల సంక్షేమం, సామాజిక భద్రత, ఉద్యోగ భద్రతకు సంబంధించిన పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు బీఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ అల్లూరి తెలిపారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులకు నెలకు కనీస వేతనంగా 26 వేలను అమలు చేయాలని, వేతనాలను కాలానుగుణంగా సవరించడంతో పాటు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని సమావేశం తీర్మానించింది. సామాజిక భద్రత అంశంలో ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం పరిధిని విస్తరించి మరింత మంది కార్మికులకు వైద్య భద్రత కల్పించాలని, ఉద్యోగుల పెన్షన్ పథకం--1995 కింద కనీస పెన్షన్‌ను 7 వేల 500 కు పెంచి, దానితో పాటు కరువు భత్యం చెల్లించాలని డిమాండ్ చేసింది. అలాగే అసంఘటిత రంగ కార్మికుల కు కూడా సామాజిక భద్రతా పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరింది. కాంట్రాక్ట్ కార్మికుల విషయంలో శాశ్వత ఉద్యోగులతో సమాన వేతనం, సంక్షేమ సౌకర్యాలు కల్పించాలని, దీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిం చాలని, వారి హక్కులు, ఉద్యోగ భద్రతకు చట్టబద్ధ రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సమావేశం తీర్మానించింది. ఈ తీర్మానాల ద్వారా దేశవ్యాప్తంగా కార్మికుల జీవన ప్రమాణాలను మెరుగుపర చడం, సామాజిక భద్రతను బలోపేతం చేయడం, ఉద్యోగ భద్రతను



నిర్ధారించడం లక్ష్యమని బీఎంఎస్ అఖిల భారత కార్యవర్గం పేర్కొంది. కార్మికుల విస్తృత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేసినట్లు రవిశంకర్ అల్లూరి వివరించారు .

# అర్జున్ గుట్టలో వరద పరిస్థితులపై కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలన





**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కోటపల్లి మండలంలోని అర్జున్ గుట్ట, ప్రాణహిత నది పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ బుధవారం సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. వరద ప్రభావంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అర్జున్ గుట్ట సమీపంలోని ప్రభుత్వ పాఠశాల భవనం, పాత ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటాన్ని గమనించి విద్యార్థులు, గ్రామస్థుల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణహిత నది,లోతట్టు ప్రాంతాలు, వరద నీటిలోకి వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో కోటపల్లి అర్జున్ గుట్ట ఎమ్మార్వో, ఎంపీడీవో, చెన్నూరు సీఐ, కోటపల్లి ఎస్ఐ, పోలీసు బృందం, ఎస్డీఆర్ఎఫ్ బృందం, రాపన్‌పల్లి గ్రామ సర్పంచ్ అట్టెల ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోయిని నగేష్ దొర,గ్రామస్తులు కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు

## భారీ వర్షాలతో మంచిర్యాల జిల్లా అతలాకుతలం.. జనజీవనం అస్తవ్యస్తం

### సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి భారీ గండి

**మంచిర్యాల, 29, జూలై (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు జిల్లావ్యాప్తంగా జనజీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. పట్టణాలు, కాలనీలు జలమయమవగా, రహదారులపై నీరునిలిచి పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలు లోతట్టు ప్రాంతాలు నీట మునగగా, ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. మంచిర్యాల పట్టణంలోని రాళ్లవాగు గండి పడటంతో పరిసర ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేసింది. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మంచి ర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్ స్వయంగా బుధవారం రంగంలోకి దిగి పట్టణంలోని డ్రైనేజీలు, నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీలించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తాచెదా రాన్ని వెంటనే తొలగించి, నీటి నిల్వలను తగ్గించే చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా సేవలు అందించేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజల ఫిర్యాదులకు వెంటనే స్పందిస్తూ ఎక్కడా నీటి నిల్వలు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కూడా రాళ్లవాగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచన లు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ బుధవారం జిల్లాలోనిపలు వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. కోటపల్లి మండలంలోని అర్జున్‌గుట్ట, ప్రాణహిత నది పరిసర ప్రాంతాలను సందర్శించి




పరిస్థితిని సమీక్షించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో ఎవరూ వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా మంచిర్యాల పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలనీలు జలమయమయ్యాయి. రోడ్లపై గుంతల్లో నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా, ప్రజలు అప్రమత్తంగా ప్రయాణాలు సాగించారు.

**సింగరేణి బొగ్గు ఉత్పత్తిపైనా భారీ వర్షాల ప్రభావం ....**

ఇదిలా ఉండగా, భారీ వర్షాల ప్రభావం సింగరేణి బొగ్గు ఉత్పత్తిపైనా పడింది. బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్ట్, బెల్లంపల్లి ఓపెన్‌కాస్ట్, మందమర్రి ప్రాంతంలోని కేకే-5 ఓపెన్‌కాస్ట్ గనుల్లో భారీగా వర్షపు నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. వేలాది మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయినట్లు సమాచారం. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు సింగరేణి అధికారులు భారీ పంపు మోటార్లతో గనుల్లో నిలిచిన నీటిని బయటకు తోడే పనులు చేపట్టారు. అయితే వర్షం కొనసాగుతుండటంతో నీటిని తొలగించినా మళ్లీ గనుల్లోకి చేరుతుండడంతో బొగ్గు ఉత్పత్తి సాధారణ స్థితికి రావడం కష్టంగా మారింది. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం తెలంగాణ ఉత్తర జిల్లాల్లో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జిల్లా ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అవసరం లేకుంటే వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లవద్దని ప్రజలకు సూచిస్తున్నారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాలకు విలువ లేదా...?

**సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించిన సీఐటీయూ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి దూలం శ్రీనివాస్**



**మంచిర్యాల, 29, జూలై (ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థలో కాంట్రాక్టు కార్మికుల శ్రమతో సంస్థకు లాభాలు వస్తున్నప్పటికీ, వారి ఆరోగ్య భద్రత విషయంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఐక్య సంఘం (సీఐటీయూ) బెల్లంపల్లి రీజియన్ కార్య దర్శి దూలం శ్రీనివాస్ విమర్శించారు. సింగరేణి వ్యాప్తంగా సుమారు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు వివిధ విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. వారి శ్రమకు ప్రాధాన్యత ఇస్తున్న యాజమాన్యం, అదే స్థాయిలో వారి ఆరోగ్య రక్షణకు అవసరమైన సేఫ్టీ పరికరాలు అందించడంలో మాత్రం పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. ప్రతి ఏడాది సేఫ్టీ వారోత్సవాలను ఘనంగా నిర్వహించే యాజమాన్యం, కాంట్రాక్టు కార్మికులకు సేఫ్టీ పరిక రాలు అందించడంలో ఎందుకు బాధ్యత వహించడం లేదని ప్రశ్నించారు. పర్మినెంట్ ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు వేర్వేరు ప్రమాణాలు ఉండకూడదని, భద్రత విషయంలో అందరికీ సమాన హక్కులు ఉండాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక హక్కులను కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయక పోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ముఖ్యంగా సివిల్, సివిక్, ప్రైవేట్ సెక్యూరిటీ, రోడ్డు క్లీనింగ్, బెల్ట్ క్లీనింగ్ తదితర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కాంట్రాక్టు కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వారందరికీ నాణ్యమైన రైన్‌కోట్లు అందించే బాధ్యతను సింగరేణి యాజమాన్యమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. "కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ ఆరోగ్యంగా ముందుకు సాగుతుంది" అనే విషయాన్ని యాజమాన్యం గుర్తించాలని, "ఒకే కుటుంబం -- ఒకే గమ్యం -- ఒకే లక్ష్యం" అనే నినాదాలను మాటల్లో కాకుండా ఆచరణలో కూడా అమలు చేసి కాంట్రాక్టు కార్మికులకు సముచిత స్థానం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఐక్య సంఘం (సీఐటీయూ) తరపున దూలం శ్రీనివాస్ కోరారు.

## దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, జూలై 29 (ప్రజా జ్యోతి):** పవిత్ర గురుపౌర్ణమి పర్వది నాన్ని పురస్కరించుకుని నేరడిగొండ మండలం లోని రాజురా గ్రామంలో వెలసిన శ్రీ దుర్గామాత ఆలయంలో బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు నిర్వాహకులు, స్థానిక నాయకులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లా డుతూ... సమాజంలో ప్రతి ఒక్కరి పురోగతికి, సరైన మార్గని ర్దేశానికి గురువుల పాత్ర అమోఘమైనదని కొనియాడారు. తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరూ ఎల్లప్పుడూ ఆయు రారో గ్యాలతో, సుఖశాంతులతో విలసిల్లాలని అమ్మవారిని ప్రార్థిం చినట్లు తెలిపారు. గురుపౌర్ణమి నాటి విశిష్టతను గుర్తుచేస్తూ నియోజకవర్గ ప్రజలందరికీ ఈ సంద ర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల సమావేశాన్ని బహిష్కరించిన సర్పంచులు

-సమయపాలన పాటించని పలు శాఖల మండల స్థాయి అధికారులు
-గంటసేపు వేచి చూసిన సర్పంచులు
-సర్పంచులు లేకుండానే సమావేశం
-సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
-సమావేశ చివరలో హాజరైన ప్రత్యేక అధికారిణి
-సర్పంచులఆరోపణ



**బోథ్,జూలై 29 (ప్రజా జ్యోతి)** మండల స్థాయి సమీక్ష సమావేశాన్ని బుధవారం సర్పంచులు బహిష్కరించారు. 11 గంటలకు నిర్వహించాల్సిన సమావేశం, పలు శాఖల మండల స్థాయి అధికారులు మధ్యాహ్నం 12 దాటినప్పటికీ సమావేశానికి రాలేకపోవడంతో ఎంతసేపటికి నిర్వహించకపోవడంతో విసిగి వేసారిన సర్పంచులు తాము సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లుగా బయటకు వెళ్లిపోయారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం తమ పట్ల స్పష్టంగా ఉందని పేర్కొన్నారు. పలు శాఖల మండల స్థాయి అధికారులు సమయపాలన పాటించకపోవడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. తాము సమయానికి వచ్చినప్పటికీ పూర్తిస్థాయిలో అధికారులు లేకపోవడంతో సమావేశం నిర్వహించడంలో అర్థం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా నిధుల కొరత, గ్రామస్థాయిలో కనీస మౌలిక వసతుల కు సైతం ఖర్చు పెట్టలేని దినస్థితిలో ఉన్నట్లుగా తెలిపారు. ముఖ్యంగా తమ మాటను పంచాయతీ కార్యదర్శులు పట్టించుకున్న పాపను పోలేదని వాపోయారు. అలాగే పలు పనుల నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి వెళితే తమను పట్టించుకోవడం దేవుడు ఎరుగు తమ గోడును వినే వారే కరువయ్యారని తెలిపారు. గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలకు ప్రతి విషయంలో జవాబుదారులుగా ఉండే క్రమంలో పలు పనులు క్షేత్రస్థాయిలో చేద్దామంటే ఆర్థిక నిధులు లేక పనులు చేయలేక తలదించుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోయారు. ఒకవైపు నిధుల కొరత మరొకవైపు అధికారుల నిర్లక్ష్యం పట్టించుకోలేనితనం ఇలా పలు రకాలుగా తాము సతమతమవుతూ ప్రజలకు జవాబు చెప్పలేని దీన పరిస్థితిలో ఉన్నామని చెప్పుకొచ్చారు. కొసమెరుపు ఏమిటంటే బోథ్ ప్రత్యేక అధికారిణి సమావేశం చివరలో రావడం అప్పటికే సర్పంచులు బయటికి వెళ్లిపోవడం సమావేశం అర్థాంతరంగా సమస్యల ప్రస్తావన లేకుండానే ముగిసింది. ఏదేమైనా ప్రథమ పౌరుల బహిష్కరణతో గ్రామాల ప్రజల సమస్యలు ఎక్కడికక్కడ అపరిష్కృతంగానే మిగిలిపోయాయి.

# కడం ప్రాజెక్టును పరిశీలించిన నీటిపారుదల ఉన్నతాధికారులు





అధిక వర్షాభావంతో ప్రాజెక్టు నీటి ఫ్లో తో పాటు మిషనరీ సందర్శన
అప్రమత్తంగా ఉండాలని సిఇ ఎస్ సి జగదీష్, రాజేంద్ర ప్రసాద్ ల ఆదేశాలు



**ఖానాపూర్ జూలై 29 (ప్రజాజ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గంలోని కడం నారాయణరెడ్డి ప్రాజెక్టును నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సి ఇ వి జగదీష్ జగదీష్ ఎస్ ఇ రాజేంద్రప్రసాద్ అధిక వర్షాభావ ప్రభావంతో ప్రాజెక్టు స్థితిగతుల్ని స్వయంగా సందర్శించి నీటి ప్రవాహాన్ని ఎలా నిలువ ఉంచాలో ఎన్ని గేట్లను తెరవాలి అన్న అంచనాలు వేసి అధికారులకు స్టిక్ గా ఆదేశాలు జారీ చేశారు అప్రమత్తంగా ఉంటూ ప్రాజెక్టుతో పాటు పరివాహక ప్రాంతాలు నీటి వల్ల ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా మెలగాలని అన్నారు గోదావరి పరివాహక ప్రాంతాల్లో చేపల వేటగాళ్లు పశువుల కాపరులు ఇతర సందర్శకులు రాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ప్రజలను అప్రమత్తంగా ఉండేందుకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు సంబంధిత అధికారులకు తెలుపాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ తో పాటు ప్రవీణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## అధిక వర్షాల దృశ్య

కడెం ప్రాజెక్టును సందర్శించిన విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్



**ఖానాపూర్ జూలై 29 (ప్రజా జ్యోతి )** మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృశ్య వర్షాలతో కడెం ప్రాజెక్టుకు వరదనీరు భారీగా వచ్చి చేరుతున్న నేపథ్యంలో విద్యుత్ శాఖ ఎస్ఈ సుభాష్ బుధవారం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహం, విద్యుత్ వ్యవస్థ పనితీరు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం సంబం ధిత అధికారులకు పలు సూచనలు చేశారు. వరద పరిస్థితుల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండా లని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో కడెం ఎస్ఐ సాయికిరణ్, విద్యుత్ శాఖ ఏఈ రాంసింగ్, ప్రాజెక్టు అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరు లుపాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని గొంతునొక్కే ప్రయత్నాలు మానుకోవాలి

విద్యార్థుల సమస్యలపై కేంద్రం సమాధానం చెప్పాలి :పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**మంచిర్యాల, 29, జూలై (ప్రజా జ్యోతి):** పార్లమెంట్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ లేవనెత్తిన అంశాలు దేశ ప్రజాస్వామ్యానికి సంబంధించిన అత్యంత కీలకమైన ప్రశ్నలను ముందుకు తెచ్చాయని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఎంపీ బుధవారం మాట్లాడుతూ, విద్యార్థులు, యువతకు సంబం ధించిన ఘటనలపై కేంద్ర ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.విద్యార్థులపై జరిగిన చర్యలు, భద్రతా బలగాల వ్యవహారశైలి, అలాగే ఈ అంశాలపై పార్లమెం ట్‌లో చర్చ జరగాల్సిన సమయంలో ప్రతిపక్ష సభ్యుల గొంతును వినిపించకుండా మైకులు నిలిపివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ప్రజలకు సంబంధించిన ప్రతి అంశంపై పార్లమెంట్‌లో పూర్తి స్థాయి చర్చ జరగాలని డిమాండ్ చేశారు.దేశవ్యాప్తంగా పేపర్ లీకులు, నిరుద్యోగ సమస్యలు, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న అంశాలపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని కోరారు. యువత కు న్యాయం చేయడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని, పేపర్ లీకేజీల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం ప్రతిపక్ష హక్కు మాత్రమే కాకుండా, ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచే రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని ఎంపీ వంశీకృష్ణ అన్నారు. ఆ హక్కును పరిమితం చేసే చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అభి ప్రాయపడ్డారు.ప్రజల సమస్యలపై పార్లమెంట్‌లో స్వేచ్ఛగా చర్చ జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, యువత ప్రయోజనాలను కాపాడే నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

## గురు.. జీవితానికి దారి

-సంత్ లింభాజీ మహారాజ్




బోథ్, జూలై 29 (ప్రజా జ్యోతి) మండలంలోని సత్పురా పర్వతాల లో కొలువైన శిఖర్ కైలాస్ టేక్డి లోని శివాలయాన్ని గురు పౌర్ణిమ సంద ర్భంగాభక్తులు దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా సంత్ లింబాజీ మహా రాజ్ భక్తులను ఉద్దేశిం చే ప్రసం గిస్తూ గురువు జీవితా నికి మార్గ దర్శకం చేసే ఒక గొప్ప దారి లాంటి వాడని పేర్కొన్నారు. నాగరికత వైపు నడిపించే ఒక నావలాంటి దిక్సూచి అని తెలిపారు. గురువు దైవంతో సమానమని అటువంటి గురువులను గౌరవిస్తూ ఎల్లవేళలా పూజించుకోవడం మానవాళికి ఎంతో మేలని తెలిపారు. ప్రతి ఒక్కరూ గురువులు చూపిన మంచి మార్గంలో నడవాలని ఉద్బోధించారు. సన్మార్గమే సకల సమస్యల సవాళ్లను ఎదుర్కొనే సమాధానమని తెలిపారు.

## దేవుల నాయక్ తాండా కు చెందిన అనాథ విద్యార్థిని కి ఆర్థిక సహాయం



సోనాల, జూలై 29 (ప్రజాజ్యోతి): సోనాల మండలంలోని దేవు నాయక్ తండాకు చెందిన ఆడే కళ్యాణికి, ఆడే సకారామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. తల్లిదండ్రులు లేని, ఆర్థికంగా వెనుకబడిన 25 మంది విద్యార్థులకు విద్యా సహాయం అందించారు.ఫౌండేషన్ వ్యవస్థా పకులు ఆడే సతీష్ కుమార్ సహకారంతో ఒక్కొక్క విద్యార్థికి రూ. 10,116/- చొప్పున మొత్తం రూ. 2,52,900/- విలువైన సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా, సోనాల మండల్, దేవుల నాయక్ తాండా గ్రామానికి చెందిన ఆడే కళ్యాణి అనే విద్యార్థిని తల్లి తండ్రులు లేని అనాథ. ఆమెను కూడా ఈ 25 మంది లబ్ధిదారులలో ఎంపిక చేయడం జరిగింది. ఆడే కళ్యాణి చదువు కోసం ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేయడం అందరినీ కదిలించింది. ఈ కార్యక్రమంలో డా. ఆడే క్రాంతి కుమార్ , డా. రజిత క్రాంతి , తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అనుబంధ సంస్థ ఆప్మెల్‌లో 'సోలార్' వెలుగు

**300 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి**

**సీసీ, ఆర్‌సీసీ రోడ్ల ప్రారంభం -- ఏటా రూ.24 లక్షల విద్యుత్ ఖర్చు ఆదా**

**23.33 కోట్ల రికార్డు నికర లాభంపై హర్షం -- స్వర్ణోత్సవ సంవత్సరంలో బహుముఖ వ్యాపార విస్తరణకు పిలుపు**





**మంచిర్యాల, 29, జులై (ప్రజా జ్యోతి):**సింగరేణి అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్ (ఆప్మెల్) స్వర్ణోత్సవాల సందర్భంగా విజయవాడలో ఉన్న ప్లాంట్‌లో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి బుధవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్లాంట్‌లో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్లు, ఆర్‌సీసీ రోడ్లను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మార్గనిర్దేశంలో సింగరేణితో పాటు అనుబంధ సంస్థ అయిన ఆప్మెల్‌ను బహుముఖంగా విస్తరించే ప్రణాళికతో ముందుకు వెళు న్నట్లు తెలిపారు. సంస్థను ఆధునిక అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతూ వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు .ఆప్మెల్ 50 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 63.13 కోట్ల టర్నోవర్ సాధించడంతో పాటు రికార్డు స్థాయిలో 23.33 కోట్ల నికర లాభం ఆర్జించడం పట్ల ఉద్యోగులు, అధికారులను అభినందించారు. గత ఏడాది ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆప్మెల్‌ను సందర్శించిన సందర్భంగా ఇచ్చిన దిశానిర్దేశం, స్ఫూర్తితో ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అదే సమయంలో ప్లాంట్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ప్లాంట్ ఆవరణలో సీసీ, ఆర్‌సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు .1976 సెప్టెంబర్ 1 న ప్రారంభమైన ఆప్మెల్ సంస్థ ఈ ఏడాది స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం తయారు చేస్తున్న యంత్ర పరికరాలు, విడిభాగాలతో పాటు రానున్న రోజుల్లో వివిధ పరిశ్రమల ఆధునిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టాలని సీఎండీ సూచించారు. ఆప్మెల్ అభివృద్ధికి, ముఖ్యంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకోవడానికి, తద్వారా మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి సింగరేణి సంస్థ ఎల్లప్పుడూ సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

**సోలార్ ప్లాంట్‌తో విద్యుత్ ఖర్చుల్లో భారీ ఆదా...**

ఆప్మెల్ ప్లాంట్, కాలనీ అవసరాల కోసం ప్రతి ఏడాది సుమారు రూ.60 లక్షల విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రూ.1.24 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 300 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా రూ.24 లక్షల వరకు విద్యుత్ ఖర్చు ఆదా కానుందని వివరించారు. సుమారు ఐదేళ్లలో పెట్టుబడి మొత్తాన్ని తిరిగి పొందవచ్చని, అలాగే పర్యావరణ హిత చర్యలకు కూడా ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని తెలిపారు .ఆప్మెల్ ఛైర్మన్ ఎన్‌వీకే శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో సంస్థ అభివృద్ధికి చేపట్టబోయే ప్రణాళికలను వివరించారు. సింగరేణి, కోల్ ఇండియా, ఎన్ఎండీసీ సంస్థల నుంచి లభించిన ఆర్డర్లను సకాలంలో పూర్తి చేశామని వెల్లడించారు. నాణ్యత, సమయపాలనకు ప్రాధాన్యతనిస్తూ మరిన్ని పరిశ్రమల నుంచి ఆర్డర్లు సాధించే దిశగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం. తిరుమలరావు, ఈడీ (కోల్ మూవ్‌మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ పాల్గొన్నారు. విజయవాడలోని ఆప్మెల్ నుంచి ఎండీ ఎర్రన్నతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు వర్చువల్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు

# మహమ్మద్ సుజాయిత్ ఖాన్‌కు ఘన సన్మానం




కార్యక్రమంలో దుర్గం దిలీప్ సీనియర్ నాయకుడు ,దుర్గం వినేష్, దుర్గం బబ్లూ (సర్పంచ్ కాంటెస్ట్),దుర్గం మారుతి, వాడయి అన్నారావు, వాడయి ,అనిల్ మొహర్లే పాండు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

**కెరమెరి, జూలై 29** ప్రజా జ్యోతి కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడిగా ఇటీవల నియమితులైన మహమ్మద్ సుజాయిత్ ఖాన్‌కు ఇందాపూర్ గ్రామస్తులు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహమ్మద్ సుజాయిత్ ఖాన్ నాయకత్వంలో మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. మహమ్మద్ సుజాయిత్ ఖాన్ మాట్లాడుతూ తనపై పార్టీ అధిష్ఠానం, నాయకులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కార్యకర్తలను కలుపుకొని ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ

# తనపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం

ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు



**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** ఇటీవల కొన్ని పత్రికల్లో (ప్రజాజ్యోతి లో కాదు ) తనపై ప్రచురితమైన వార్తలు పూర్తిగా అవాస్తవమని, ఆధారరహితమని ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు స్పష్టం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గత శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో తనపై జరిగిన దాడికి సంబంధించి నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని తెలిపారు. ఆ ఘటనకు కారణమైన వ్యక్తి తనపై అసత్య ఆరోపణలు చేస్తూ, కావాలనే దుష్ప్రచారం నిర్వహించి, ఒక పత్రికలో తప్పుడు వార్తలు ప్రచురింపజేయడం అతని అనైతిక చర్యకు, వికృత మనస్తత్వానికి నిదర్శనమని విమర్శించారు. తన వ్యక్తిగత ఆర్థిక అవసరాల దృష్ట్యా కొంతమంది వద్ద అప్పులు తీసుకున్నానని, వారికి ఎప్పటికప్పుడు చెల్లింపులు చేస్తున్నానని తెలిపారు. ఇంకా చెల్లించాల్సిన వారికి కూడా తప్పకుండా చెల్లిస్తానని స్పష్టం చేశారు. తనకు ఆర్థిక సహాయం చేసిన వ్యక్తులను మధ్యపెట్టి తనపై భౌతిక దాడి చేయించిన వ్యక్తే ప్రస్తుతం తప్పుడు ఫిర్యాదులు చేయిస్తూ, పత్రికల్లో అసత్య ప్రచారం సాగిస్తున్నాడని ఆరోపించారు. నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదును ఉపసంహరించు కోవాలని మధ్యవర్తుల ద్వారా ఒత్తిడి తీసుకొచ్చినా తాను తిరస్కరించడంతోనే తనపై సామాజికంగా కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు .అంతేకాకుండా, తాను ఎలాంటి అక్రమ పద్ధతుల్లోనూ డబ్బులు తీసుకోలేదని, ముఖ్యం గా మెడికల్ పైరవీల పేరుతో ఎవరి వద్ద నుంచీ ఒక్క రూపాయి కూడా స్వీకరించలేదని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎప్పుడైనా బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసి, అసత్య ప్రచారంతో వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని జెట్టి శంకర్రావు హెచ్చరించారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** జిల్లా వ్యాప్తంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ కమిటీ (డీఏపీసీసీ) సమీక్షా సమావేశం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య, ఐఏఎస్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం కోఆర్డినేటర్ నీలిమ, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్, జిల్లాలో బహుళ రంగాల కార్యాచరణ వ్యూహం (ఎంఎఎస్) లక్ష్యాలను 2026 ,డిసెంబర్, 1 నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన గడువు విధించారు. ప్రస్తుతం చికిత్స పరిధిలోకి రాని 436 కొత్త హెచ్ఐవీ పాజిటివ్ కేసులను గుర్తించి చికిత్సలోకి తీసుకురావడం అత్యంత ప్రాధాన్యత . ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో లక్ష్యిత హెచ్ఐవీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పరీక్షలు చేయించుకునేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు, మున్సిపల్ కార్మికులు, అధిక ప్రమాదంలో ఉన్న కార్మిక శిబిరాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, ప్రజలు స్వయంగా తమ ప్రమాద స్థాయిని అంచనా వేసుకునేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన బహిరంగ ప్రదేశాల్లో స్వీయ ప్రమాద అంచనా త్వరిత స్పందన సంకేతం (క్యూఆర్ కోడ్) ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆ సంకేతం ద్వారా సమీపంలోని సమీకృత కౌన్సెలింగ్ మరియు పరీక్షా కేంద్రాలు (ఐసీటీసీ) చేరుకునే అవకాశం ఉంటుందని వివరించారు. జిల్లాలో హెచ్ఐవీ నియంత్రణ కార్యక్రమాల పురోగతిపై డీఎంహెచ్ఓ సమగ్ర నివేదిక సమర్పించారు. మారుమూల ప్రాంతాల్లో సేవలు మెరుగుపరచేందుకు చెన్నూరులో కొత్త సమీకృత కౌన్సెలింగ్ మరియు పరీక్షా కేంద్రం (ఐసీటీసీ) ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఈ సందర్భంగా చర్మవ్యాధి నిపుణుడు డాక్టర్ రఘుమోహన్ వైద్యపరమైన సూచనలు అందించారు. సామాజిక సంక్షేమ అంశాలపై జరిగిన చర్చలో ట్రాన్స్‌జెండర్ కార్యకర్త టీజీ అంజలి హెచ్ఐవీ పాజిటివ్ నెట్‌వర్క్ సభ్యులకు పొడి రేషన్, గృహాలు, రుణాలు, జీవనోపాధి అవకాశాలు కల్పించాలని వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖలు దరఖాస్తులను వేగంగా పరిశీలించి, ఆన్‌లైన్ ద్వారా సమర్పించిన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ, ప్రణాళికా శాఖ, జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డీపీఆర్ఓ), కార్మిక శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, గనుల శాఖ, పంచాయతీరాజ్ శాఖ, పరిశ్రమల శాఖ, సమీకృత శిశు అభివృద్ధి సేవల శాఖ, మున్సిపల్ కమిషనర్, డాక్టర్ అలేఖ్య (వైద్య అధికారి--ఆర్ట్ కేంద్రం), దిశా కార్యక్రమం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమ, పౌర సమాజ సంస్థ ప్రతినిధి రాజేష్, జిల్లా గనుల అభివృద్ధి అధికారి సంతోష్, ఐసీటీసీ కౌన్సెలర్లు, లింక్ ఆర్ట్ ప్లస్ కేంద్రం సిబ్బంది, సంపూర్ణ సురక్షా కేంద్రం ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి , మండల అధ్యక్షుల కు సన్మానం..




**సోనాల, జూలై 29 (ప్రజాజ్యోతి):** సోనాల మండల కేంద్రంలోని నూతనంగా ఎస్సి డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి. భీంరావు పాటిల్, సోనాల మండల ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షుడు కొల్లూరి. అనిల్ గార్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సోనాల మండలానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి కేటాయించడం, అదేవిధంగా మండల శాఖ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని కాంగ్రెస్ పార్టీకి బలోపేతానికి అందరం కలిసిక ట్టుగా కృషి చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గాజుల పోతన్న, డిసిసి కార్యదర్శులు లోలపు పోశెట్టి, చౌహాన్ హరి సింగ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్య క్షులు గుడాల అనిష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమన్న మునే శ్వర్, జుంగల భోజన్న , చింతల్ బోరి సర్పంచ్ శ్రీరామ్ , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్, కసిరే. పోతున్న, రాజారాం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ప్రారంభమైన "వర్షవాస" కార్యక్రమం



**సోనాల, జులై 29 (ప్రజాజ్యోతి):** సోనాల మండల కేంద్రంలో "వర్షావాస్" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. బౌద్ధ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదిగా భావించే మూడు నెలల 'వర్షవాస' ఆధ్యాత్మిక కార్యక్రమాలు వైభవంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా బౌద్ధ మహా సంఘం అధ్యక్షులు అమృత రావు పాటిల్ మాట్లాడుతూ... భగవాన్ బుద్ధుని కాలం నుంచే ఈ వర్షవాస సంప్రదాయం కొనసాగుతోందని. పూర్వం వర్షాకాలంలో సంచారం చేసేటప్పుడు నేలపై ఉండే చిన్నచిన్న కీటకాలు, మొలకెత్తే మొక్కలు త్రొక్కివేతకు గురై జీవహింస జరుగుతుందనే ఉద్దేశంతో, వర్షాకాలంలోని మూడు నెలల పాటు ప్రయాణాలను నిలిపివేసి ఒకే చోట ఉండాలని బుద్ధుడు తన శిష్యులకు నియమం విధించారని తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని బౌద్ధ మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇందులో అధ్యక్షులు అమృతరావ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి పాముల సంతోష్, మరియు సంఘ నాయకులు భగత్ శంకర్, ఏరే కార్ యశ్వంత్ రావు, పాటిల్ భీమ్రావు, కామెర భూమ రావు, పండిత్ పాల్గొన్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను నిశితంగా పర్యవేక్షించాలి





## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మంచిర్యాల, 29, జులై (ప్రజా జ్యోతి):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధ వారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రి యను వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను బూత్ స్థాయి అధికారు ల సూపర్వైజర్లు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, ఎన్నికల నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణను నియమ నిబంధనల ప్రకారం చేపట్టాలని, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా హేతుబద్ధీకరణ చేపట్టాలని అన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్రమం తప్పకుండా సమీక్ష సమావేశాలు నిర్వహించి, వాటికి సంబంధించిన వివరాలను డాక్యుమెంటేషన్ చేయాలని సూచించారు. అలాగే ఎ.ఎస్.డి. జాబితా సిద్ధం చేసిన అనంతరం సంబంధిత బూత్ స్థాయి ఏజెంట్ సంతకాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 81 శాతం డిజిటైజేషన్ పూర్తయిందని వెల్లడించారు. నిర్ణీత గడువులోగా వంద శాతం డిజిటైజేషన్ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత సమన్వయంతో ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు .ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉపపాలన అధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలయత్ అలీ, ఎన్నికల విభాగం అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియనువేగవంతం చేయాలి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుజాయత్ ఖాన్




**కెరమెరి జులై 29ప్రజా జ్యోతి** కెరమెరి: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను గడువులోగా విజయవంతంగా పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ కెరమెరి మండల అధ్యక్షుడు సుజాయత్ ఖాన్ సూచించారు. బుధవారం కెరమెరి మం డల కేంద్రంలోని బూత్ నంబర్లు 116, 117, 118, 119తో పాటు కేస్లా గూడ గ్రామంలోని బూత్ నంబర్--120ను సందర్శించి ఎస్ఐఆర్ ప్రక్రి యను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబం ధిత బీఎల్ఓలు, కాంగ్రెస్ పార్టీ బీఎల్ ఏలతో మాట్లాడి బూత్‌ల వారీగా జరుగుతున్న ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.అనంతరం అక్కడికి వచ్చిన పలువురు ఓటర్ల ఎస్ఐఆర్ ఫారాలను సుజాయత్ ఖాన్ స్వయంగా పూరించి అందజేశారు. అవసరమైన వారికి దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ఎలాంటి సందేహాలు ఉన్నా బీఎల్ఓలు, బీఎల్ఏలను సంప్రదించాలని సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలని, ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రక్రియను విజయవంతం చేయాలని సుజాయత్ ఖాన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశముఖ్, మహమ్మద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పవన్,తహసీల్ ఆఫీసు ఆపరేటర్ రాజు, బి ఎల్ ఓ లు అనసూయ,అనిత, స్రవంతి, గుణసుందరి, విశ్వాస్,షేక్ అలీం, గణేష్,బి ఎల్ ఏ లు గంటేవాడ్ మురళి రాథోడ్,సుదర్శన్,అయూబ్ ఖాన్, పొర్ల వెంకటేష్,సీనియర్ నాయకుడు సిడాం జగన్నాథ్,దండుగుల వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



**బోథ్, జూలై 29 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా పి.ఎస్.హెచ్.ఎం.ల నూతన కమిటీని బుధవారం జిల్లా కేంద్రం లోని గజిటెడ్ నెంబర్ 2 పాఠశాలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.జ్యోతిఅడహక్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సుభాష్, గోవింద్ ల సమక్షంలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా రావుల శంకర్, ప్రధాన కార్యదర్శిగా మోహన్, మహిళా అధ్యక్షురాలిగా కె.అరుణ ఉపాధ్యక్షులుగా మెస్రం రవింద్ర, ఫైనాన్షియల్ సెక్రెటరీ గా పవార్ సదానందం, కార్యదర్శులు గా నైతం జైతు రాథోడ్ దినేష్,కౌసల్య, రాథోడ్ సుభాష్ , గోవింద్ తదితరులున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.

## వర్షాలకు కాలిపోయిన తర్లపాడు గ్రామ ట్రాన్స్ఫార్మర్ బిగింపు ఏఈ రాంసింగ్ వెల్లడి



**ఖానాపూర్ జూలై 29( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా 11 కేవీ లైన్‌కు సంబంధించిన ఇన్సులేటర్ దెబ్బతిన దంతో ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. సమాచారం అందిన వెంటనే విద్యుత్ శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమీపం లోని మరో ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా (ఆల్టర్నేట్ సప్లై) అందించా మని విద్యుత్ అధికారి రామ్ సింగ్ తెలిపారు . అనంతరం కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి, వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించా అన్నారు ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య కూడా విద్యుత్ శాఖ సిబ్బంది రాత్రివేళల్లోనే శ్రమించి వేగంగా విద్యుత్ సరఫరా పునరుద్ధ రిప్పచేసి తర్లపాడు ప్రజలకు విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారని ఏ రామ్ సింగ్ సిబ్బందిని ప్రశంసించారు వర్షాకాలంలో తరచూ ఇబ్బంది కలిగే విద్యుత్ స్తంభాలు, వైర్ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఏఈ రామ్ సింగ్ ఇసందర్భంగా కోరారు.

# పులుల సంరక్షణకు ప్రజల భాగస్వామ్యమే కీలకం





**అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా**
**పాండవుల గుట్టలో ట్రెక్ వాక్ టైగర్ టాక్ నిర్వహించిన అటవీ శాఖ**

**మంచిర్యాల, 29, జులై (ప్రజా జ్యోతి):** అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి జిల్లా పాండవుల గుట్ట వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ట్రెక్ వాక్, "టైగర్ టాక్" అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ భూపాలపల్లి, పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక (యూఎఫ్ఈపీ) వరంగల్, జన విజ్ఞాన వేదిక, ఎకో క్లబ్, హరిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పర్యావరణ ప్రేమికులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో) జి. కిష్టాగౌడ్ మాట్లాడుతూ, ఒకప్పుడు పెద్ద పులులకు నిలయంగా పేరుగాంచిన భూపాలపల్లి అడవుల్లో ప్రస్తుతం పులుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. పులులకు ప్రధాన ఆహారమైన శాఖాహార అడవి జంతువుల వేట పెరగడం వల్ల పులుల మనుగడకు ముప్పు ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెద్ద పులుల సంరక్షణ కేవలం చట్టాల అమలుతోనే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం, పర్యావరణంపై అవగాహన, అటవీ సంపద పట్ల బాధ్యతాయుతమైన వైఖరి కూడా ఎంతో అవసరమని తెలిపారు. భూపాలపల్లి అడవులు జీవవైవిధ్యానికి నిలయంగా ఉన్నాయని, ఈ ప్రాంతంలో అటవీ పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. భవిష్యత్తులో ఈ అడవులను టైగర్ కారిడార్‌గా తీర్చిదిద్దే ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉన్నాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో విశ్రాంత జిల్లా అటవీ అధికారులు కాజీపేట పురుషోత్తం, జి. సారయ్య, అటవీ డివిజన్ అధికారులు సందీప్ రెడ్డి, అప్పలకొండయ్య, అటవీ క్షేత్ర అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి టి. శ్రవణ్ కుమార్, జన విజ్ఞాన వేదిక భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి రాజు, సామాజిక కార్యకర్త జె.సి. రాజు, లెక్చరర్ శ్రీనాథ్, భూపాలపల్లి ఎకో క్లబ్ ప్రతినిధులు సాజిద్ అలీ, రహీం తదితరులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో భాగంగా రహీం పాముల ప్రదర్శన నిర్వహించి అడవి జీవుల సంరక్షణపై అవగాహన కల్పించారు. యూఎఫ్ఈపీ గాయకుడు వెంకటేశ్వర్లు పర్యావరణ పరిరక్షణపై గీతాలు ఆలపించి పాల్గొన్న వారిలో చైతన్యం నింపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. చెల్పూర్ రేంజర్ చంద్రమౌళి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పులులను రక్షించడం అంటే మొత్తం అటవీ పర్యావరణ వ్యవస్థను సంరక్షించినట్లేనని, ప్రతి పౌరుడు ప్రకృతి పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

# కార్మికుల అన్‌ఫిట్‌పై మానవతా దృక్పథంతో వ్యవహరించాలి

**2025--26 లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి..**
**కొత్త బొగ్గు బ్లాక్‌లన్నీ సింగరేణికే కేటాయించాలని**
**హెచ్ఎంఎస్ నేత సిద్ధంశెట్టి సాజన్ డిమాండ్.**



**మందమర్రి, జూలై 29(ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల అన్‌ఫిట్ సమస్య, కార్మికులకు లాభాల్లో వాటా, కొత్త బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాలని మందమర్రి ఏరియా హెచ్ఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ సిద్ధంశెట్టి సాజన్ డిమాండ్ చేశారు. బుధవారం మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడి ఆరోగ్య పరిస్థితిని నిష్పక్షపాతంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. తీవ్ర శారీరక వైకల్యం ఉన్న కాశీపేట--1 గనికి చెందిన ఓ కార్మికుడిని ఫిట్‌గా ప్రకటించి సర్ఫేస్ విధులకు పంపడం బాధాకరమని అన్నారు.కార్మికుల ఆరోగ్య పరిస్థితి, శారీరక సామర్థ్యం, వారు నిర్వహించే పనుల స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని మానవతా దృక్పథంతో నిర్ణయాలు తీసుకోవాలని యాజమాన్యాన్ని కోరారు.2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి లాభనష్టాల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని సాజన్ డిమాండ్ చేశారు. ఈ ఏడాది సుమారు 58 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 62 మిలియన్ టన్నుల డిస్పాచ్ జరిగిందని, కార్మికుల ఉత్పాదకత 5.5 టన్నుల నుంచి 7.5 టన్నులకు పెరిగిందని తెలిపారు. ఈ విజయాల వెనుక కార్మికుల కష్టం, అంకితభావమే ప్రధాన కారణమని పేర్కొన్నారు.గత ఆర్థిక సంవత్సరంలో కార్మికులకు లాభాల్లో 34 శాతం వాటా అందించారని గుర్తు చేసిన ఆయన, ఈసారి కార్మికుల పెరిగిన ఉత్పాదకతను దృష్టిలో ఉంచుకుని అంతకంటే మెరుగైన లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంస్థకు వచ్చిన మొత్తం లాభాలు, ప్రభుత్వానికి వెళ్లిన వాటా, సంస్థ అభివృద్ధికి కేటాయించిన నిధులు, కార్మిక సంక్షేమానికి చేసిన వ్యయాలను పారదర్శకంగా వెల్లడించాలని కోరారు.తెలంగాణలో కొత్తగా గుర్తించిన అన్ని బొగ్గు బ్లాక్‌లను ఎలాంటి షరతులు లేకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని సాజన్ డిమాండ్ చేశారు.మణుగూరు పీకేఓసీ--2 డిప్‌సైడ్ బ్లాక్‌ను వేలానికి పెట్టడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన జెన్‌కో సంస్థ వేలంలో పాల్గొనకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచర్ల బ్లాక్‌ను కేటాయించిన విధంగానే పీకేఓసీ--2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.సింగరేణి తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన సంస్థ అని, దాని భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం, యాజమాన్యం, ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కార్మికుల హక్కులు, సింగరేణి ప్రయోజనాల కోసం హెచ్ఎంఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సుదర్శన్,కేంద్ర కార్యదర్శి నాగనవేణి హరీష్, ఏరియా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నవీన్,జాయింట్ సెక్రటరీ నీరటి కార్తీక్, హర్షవర్ధన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతం, శ్రావణ్, జబీర్, కోశాధికారి శ్రావణ్, కాశీపేట--1 ఫిట్ సెక్రటరీ ప్రీత్ పాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి ఆటో యూనియన్ కమిటీ రద్దు.



**మందమర్రి, జూలై 29(ప్రజాజ్యోతి ):** మందమర్రి ఆటో యూనియన్ పట్టణ కమిటీ పదవీకాలం ముగియడంతో ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేసినట్లు నాయకులు ప్రకటించారు. బుధవారం నేరెళ్ల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.జిల్లా అధ్యక్షుడు పొట్ట మధుకర్ పాల్గొన్నారు.కొత్త కమిటీ ఎన్నికలు జరిగే వరకు యూనియన్ వ్యవహారాలు, ఆటో కార్మికుల సమస్యల పరిష్కార బాధ్యతలను తాత్కాలికంగా నేరెళ్ల వెంకటేష్ నేతృత్వంలోని కమిటీతో పాటు ఆపద్ధర్మ అధ్యక్షుడు మొయ్య రాంబాబుకు అప్పగించారు.కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సముద్రాల శ్రీనివాస్, రెడ్డి సతీష్, సూరం శ్రీనివాస్, బుక్కల సంతోష్, పంబాల శ్రీనివాస్, మాదాసు లింగమూర్తి, చొప్పరి లచ్చన్న, బొల్లం రమేష్, బొట్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పులుల సంరక్షణ ప్రతి ఒక్క రి సామాజిక బాధ్యతగా స్వీ కరించాలి

**డిసిసి అధ్యక్షుడు నరేష్ జాదవ్**




**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)**రాబోయే తరాలకు సంపన్న మైన ప్రకృతి వారసత్వాన్ని అందించేందుకు పులుల సం రక్షణను ప్రతి ఒక్కరూ సా మాజిక బాధ్యతగా స్వీకరిం చాలని అంతర్జాతీయ పులుల దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు. పులి అడ వికి ప్రతీక మాత్రమే కాదని, ప్రకృతి సమతుల్యతను కా పాడే రారాజు అని,పులులు సురక్షితంగా ఉంటే అడవు లు సురక్షితంగా ఉంటాయని, తద్వారా జీవవైవిధ్యం, నీటి వనరులు, పర్యావర ణం కూడా రక్షించబడుతా యి" అని పేర్కొన్నారు. పులుల నివాస ప్రాంతాలను కాపాడడం, అడవుల విధ్వంసాన్ని అరికట్టడం, వ న్యప్రాణుల అక్రమ వేటను నిరోధించడం, పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించడం అత్యంత అవ సరమని డా నరేష్ జాదవ్ పేర్కొన్నారు.

## పిహెచ్‌సి వైద్యుడికి కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం



**సోనాల, జూలై 29 (ప్రజాజ్యోతి?):**సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి నవీన్ రెడ్డి ని కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.బుధవారం నాడు పిహెచ్‌సి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ, అంకితభావంతో అహర్నిశలు సేవలు అందిస్తున్న డాక్టర్ సేవలు కొనియాడదగినవని పేర్కొన్నారు. పేద రోగులకు సరైన సమయంలో నాణ్యమైన వైద్యం అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుడాల అనీష్, చౌహాన్ హరి సింగ్, జంగాల భోజన్న, మద్దెల మహేష్, భాపెట్టి సుదర్శన్ పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి:

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** ఇళ్ల నిర్మాణ పనులను వేగ వంతం చేయాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు.ఉట్నూర్ మండలం పైలట్ విలేజ్ మత్తాయిగూడలో మోడల్ విలేజ్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన ఇంటి నిర్మాణాలను సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉట్నూర్ మండలంలోని పైలట్ విలేజ్ మత్తాయిగూడలో మోడల్ విలేజ్ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన 155 గృహాల ని ర్మాణాలను సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటి స్తూ పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే బోరాజ్, బజార్‌హత్నూర్ మండలాల్లోని గిరిజన ఆవాసాలలో మంజూరైన మౌలిక వసతుల పనులపై క్షేత్ర స్థాయి సర్వే నిర్వహించి, తక్షణమే నివేదిక సమర్పిం చాలని ఇంజనీరింగ్, రెవె న్యూ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్, డిఈ షాకీర్, ఈడియం రవి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రరూపం దాల్చిన రాళ్లవాగు ప్రతి వర్షాకాలంలో ముంపు భయం





శాశ్వత పరిష్కారంగా రూ.255 కోట్ల కరకట్ట నిర్మాణంకు నిదుల ప్రతిపాదనలు
గత బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.100 కోట్లను కేటాయింపు

**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలతో మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాళ్లవాగు ఉగ్రరూపం దాల్చింది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండటంతో రాళ్లవాగు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. వాగు ఉధృతి పెరగడంతో పోలీసులు బైపాస్ రోడ్డు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేశారు. రంగంపేట కాజువే దెబ్బతినడంతో రాకపోకలను నిలిపివేశారు. వరద నీటిలోకి వెళ్లవద్దని, వాగు వద్దకు చేరుకోవద్దని అధికార యంత్రాంగం హెచ్చరిస్తోంది. రాళ్లవాగు ఉప్పొంగడం మంచిర్యాల ప్రజలకు కొత్త విషయం కాదు. ప్రతి ఏడాది వర్షాకాలంలో గోదావరి వరదల బ్యాక్‌వాటర్‌తో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటితో రాళ్లవాగు పొంగిపొర్లి జిల్లా కేంద్రంలోని పలు కాలనీలు ముంపునకు గురవుతుంటాయి. గతంలో భారీ వరదల సమయంలో రాంనగర్, ఎన్టీఆర్ నగర్, ఎల్ఐసీ కాలనీ, ఆదిత్య కాలనీ, సంజీవయ్య కాలనీ, రెడ్డి కాలనీ, రాళ్లపేట, తెలంగాణ తల్లి చౌరస్తా పరిసర ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. కొన్ని రోజుల పాటు ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాళ్లవాగు కరకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. దాదాపు రూ.255 కోట్ల అంచనా వ్యయంతో కరకట్ట నిర్మాణ పనులు చేపట్టగా, గత బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.100 కోట్లను కేటాయించింది. మంచిర్యాల పట్టణాన్ని ముంపు నుంచి రక్షించేందుకు ఈ ప్రాజెక్టును అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖ రూపొందించిన ప్రణాళిక ప్రకారం జిల్లా కేంద్రంలోని కార్మెల్ స్కూల్ సమీపం నుంచి రాళ్లవాగు గోదావరి నదిలో కలిసే వరకు సుమారు 6.7 కిలోమీటర్ల పొడవున కరకట్ట నిర్మిస్తున్నారు. కార్మెల్ స్కూల్ వద్ద సుమారు మూడు మీటర్ల ఎత్తుతో ప్రారంభమయ్యే కరకట్ట, అవసరానికి అనుగుణంగా ముందుకు మరింత ఎత్తు పెంచుతూ నిర్మిస్తున్నారు. ఈ పనులు పూర్తయితే ప్రతి వర్షాకాలంలో ముంపు బారిన పడుతున్న పలు కాలనీల ప్రజలకు శాశ్వత ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ నగర మేయర్ ధర్ని శంకర్ రాళ్లవాగు పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. మున్సిపల్ అధికారులకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా, ఉప్పొంగి ప్రవహిస్తున్న రాళ్లవాగును చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తున్నారు. వాగు ఉధృతిని తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించి ఫోటోలు, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు. అయితే వరద ప్రవాహం అత్యంత ప్రమాదకరంగా ఉన్నందున వాగు ఒడ్డుకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రాళ్లవాగు మరోసారి తన ఉగ్రరూపాన్ని చూపుతుండగా, శాశ్వత ముంపు నివారణకు చేపట్టిన కరకట్ట నిర్మాణ పనులు త్వరగా పూర్తవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# భారీ వర్షానికి నిలిచిన నీరు వెంటనే స్పందించిన కార్పొరేటర్ పూదరి విజయ రాణి తిరుపతి

**మంచిర్యాల, 29, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి 38వ డివిజన్ పరిధిలోని మెయిన్ రోడ్డులో గుడి కమాన్ సమీపంలో, అలాగే శ్రీశ్రీ నగర్ 100 ఫీట్ రోడ్డులో భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే 38వ డివిజన్ కార్పొరేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి విజయ రాణి తిరుపతి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈ విషయాన్ని మంచిర్యాల శాసనస భ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాజీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సురేఖమ్మ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధరణి మధుకర్ దృష్టికి తీసుకెళ్లారు. వారి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించే చర్యలు చేపట్టించారు. దీంతో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తమ కాలనీలో నెలకొన్న



సమస్యను తెలియజేయగానే వెంటనే స్పందించి పరిష్కారానికి సహకరించిన మాజీ డీసీసీ అధ్యక్షురాలు సురేఖమ్మ, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, నగర మేయర్ ధరణి మధుకర్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు అందరికీ 38వ డివిజన్ కార్పొరేటర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి విజయ రాణి తిరుపతి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# పశువులకు వ్యాధులు సంక్ర మించకుండా టీకాలు





మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచ శ్రీకాంత్ రెడ్డి
మావలలోపశు వైద్య శిబి రం

**మావల, జూలై 29, (ప్రజా జ్యోతి)** వర్షాకాలం ప్రారంభం కావడం వల్ల పశువులకు వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని ముంద స్తుగా ప్రభుత్వం పశువు ల కు ఉచితంగా టీకాలు సర ఫరా చేస్తుందని. రైతులు ప శువులకు తప్పకుండా టీకా లు వేయించాలని అదిలా బాద్ మార్కెట్ కమిటీ చైర్మ న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మావల మండల కేంద్రము లో ఉచిత పశు వైద్య శిబి రం నిర్వహించారు. ఈ పశు వైద్య శిబిరం చైర్మన్ బోరం చు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భం గా ఆ యన ముందుగా పశువుల కు వైరస్ వల్ల వచ్చే లంపి స్కిన్ వ్యాధి రాకుండా నివా రణ టీకాలు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చగా చైర్మన్ పశువుకు టీకా వేసి ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథి గా విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఈ సందర్భం గా మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ తరపున వర్షాకాలంలో వ్యాధులు రా కుండా ఇచ్చే టీకాలను పశు వులకు అలాగే గొర్రెలు, మేక ల కాపర్లు తప్పకుండా ఇ ప్పించుకోవాల్సిందిగా కోరా రు. జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ రామారావు రాథోడ్ మాట్లాడుతూ పశువులకు ముఖ్యంగా ఆవులకు, ఎడ్ల కు సోకే లంపి స్కిన్ ముద్ద, చర్మవ్యాధి నివారణ కొరకు టీకాలు ప్రతి రైతులు తమ పశువులకు ఇప్పించి సద్వి నియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. అలాగే గొర్రెలకు, మేకలకు పిపిఆర్ టీకాలను ఇవ్వడం జరుగు తుందని దీనిని సద్విని యో గం చేసుకోవాలని కోరారు. అంతకు ముందు పశు సంవ ర్ధక శాఖ తరపున ట్రేవిస్ ను అందించగా గ్రామపంచా యతీ ఆవరణ లో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ , జిల్లా పశు సంవర్ధక శాఖ అ ధికారి డాక్టర్ రామారావు రా థోడ్ సమక్షంలో ప్రారంభో త్సవం చేశారు. పశువైద్య అధికారి డాక్టర్ సురేష్ తో పాటు డాక్టర్ దూద్ రాం రా థోడ్, డాక్టర్ గజానంద్, సి బ్బంది అమీన్ పాల్గొన్నారు. వర్షం వల్ల టీకాలు వేయని వారికి మళ్లీ నేడు, రేపు ఈ కార్యక్రమం కొనసాగుతుంద ని డాక్టర్ సురేష్ తెలిపారు. అలాగే గొర్రెలు, మేకలకు పి పి ఆర్ వ్యాధి నివారణ టీకా లు కూడా వేస్తామని దీనికి సంబంధించిన రైతులు స ద్వినియోగం చేసు కోవాలని డాక్టర్ తో పాటు గ్రామ స ర్పంచ్ చంద్రశేఖర్ తెలిపా రు.

## దుబ్బపల్లిలో బీజేపీ గురుపూజోత్సవం.



**మందమర్రి, జూలై 29 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా బీజేపీ ఎండోమెంట్ సెల్ కో-కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ ఆధ్వర్యంలో బుధవారం మందమర్రి మండలంలోని దుబ్బపల్లి సత్యనారాయణ స్వామి దేవాలయం ఆవరణలో గురుపూజోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు ఊట్ల వెంకట శాస్త్రి, మిట్టపల్లి సత్యనారాయణ శాస్త్రి, బీజేపీ సీనియర్ నాయకుడు దీక్షితులకు గురువందనం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, మండల అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ దరవేని రవికుమార్, మిట్టపల్లి ప్రదీప్, ఎలగందుల సత్యం, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహ విద్యార్థుల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించాలి





## ఎమ్మెల్యే రామరావ్ పటేల్

**బాసర జూలై 29 (ప్రజాజ్యోతి)** సోషల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే రామరావ్ పటేల్ సూచించారు. బుధవారం భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో హాస్టల్ వార్డెన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒక్కో వసతి గృహ అధికారితో హాస్టల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిందిగా చెప్పారు. హాస్టల్ భవనాలను ఏ విధంగా ఉన్నాయి, ఇతర సమస్యలపై ఆరా తీశారు. సమావేశంలో ఏ ఎస్ డబ్ల్యు వో. డి. లతతో పాటు వార్డెన్లు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే మనందరి ప్రథమకర్తవ్యం

జిల్లా కలెక్టర్ రాజర్షిషా





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** విద్యార్థులు విద్య, క్రీడలు, ఇతర రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలంటే వారి ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జి ల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం పట్టణంలోని భుక్తాపూర్ పీఏం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గెజిటెడ్ నంబర్--1)లో నిర్వహించిన కంటి వైద్య శిబిరం, ఆరోగ్య పాఠశాల, వన మహోత్సవ కార్యక్రమాలకు మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష తో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'వెస్ట్ టు వండర్' గార్డెన్‌ను పరిశీ లించిన కలెక్టర్, వ్యర్థ వస్తు వులతో వినూత్నంగా తీర్చి దిద్దిన సిబ్బందిని అభినం దించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎల్. వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థు లకు ఉచితంగా కంటి పరీక్షలు, హెల్త్ స్క్రీనింగ్ నిర్వహి స్తున్నామని తెలిపారు. కంటి సమస్యలు ఉన్న విద్యా ర్థులకు అవసరమైన కళ్లద్దా లు, వైద్య చికిత్సలు, అవస రమైతే శస్త్రచికిత్సలు కూ డా ఉచితంగా అందజేస్తామని చెప్పారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతర హాజరు ఎంతో అవసరమని పేర్కొన్న కలెక్టర్, ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి కనీసం 200 రోజుల పాటు పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూచించారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఆగస్టు 15 నాటికి నాణ్యమై న మఫత్‌లాల్ వస్త్రంతో త యారు చేసిన ఒక జత బ్లూకలర్ యూనిఫామ్‌లను ఉచితంగా అందజే యనున్నట్లు వెల్లడించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచకుండా, తాగునీటి పాత్రలకు తప్ప నిసరిగా మూతలు ఉంచాలని తెలిపారు. డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ప్రజలంతా అప్ర మత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అలాగే పాఠ శాలల్లో పెండింగ్‌లో ఉన్న అదనపు తరగతి గదులని ర్మాణాలను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చై ర్పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ, పాఠశాల దేవాలయంతో సమానమని, గురువుల ను గౌరవించడం ప్రతి విద్యార్థి బాధ్యత అని అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులకు శు భాకాం క్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఆధు నిక సౌకర్యాలు కల్పిస్తోంద ని, విద్యార్థులు, తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాకాలంలో పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, జి ల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సాధన, వార్డు కౌ న్సిలర్ శ్రీనివాస్, ప్రధానోపా ధ్యాయురాలు నీలదేవి, ఎల్.వి. ప్రసాద్ ఐఇన్‌స్టి ట్యూట్ కోఆర్డినేటర్లు వెంక టరమణ, రంజిత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల చెంతకు చేరిన కిడ్నాప్ కు గురైన చిన్నారి

**6 గంటల్లో కిడ్నాప్ కేసును ఛేదించి సురక్షితంగా రక్షించిన జిల్లా పోలీసులు**

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో ప్రత్యేక బృందాల ముమ్మరగా లింపు, ఫలించిన కృషి**

**జిల్లా పోలీసులకు జీవితాంతం రుణపడి ఉంటామని తల్లిదండ్రుల కితాబు**

**కిడ్నాప్ చేసిన మహిళ, అక్ర మంగా తన వద్ద చిన్నారిని ఉంచుకున్న మహిళ, ఇద్దరి అరెస్ట్**

**పోలీస్ ముఖ్య కార్యాలయంలో చిన్నారిని తల్లిదం డ్రులకు అప్పగించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా తలమ దుగు మండలం రుయ్యాడి గ్రామానికి చెందిన నాలుగు సంవత్సరాల చిన్నారి ఆత్రం గంగామణి కిడ్నాప్‌కు గురైన ఘటన లో జిల్లా పోలీసులు తక్షణమే స్పందించి 6 గంట ల్లోనే చిన్నారిని సురక్షితంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ నెల 28వ తేదీన రుయ్యాడి గ్రామానికి చెందిన నిందితురాలు నైతం నాగు బాయి చిన్నారిని కుటుంబ సభ్యులకు తెలియ కుండా ఆదిలాబాద్ పట్టణానికి తీసుకువచ్చి బస్టాండ్ ప్రాంతంలో తనకు తెలిసిన భారతి అనే మహిళ నింది తురాలికి అప్పగించింది. బా ధితురాలి తల్లి ఆత్రం కల్పిబాయి తలమడుగు పోలీస్ స్టే షన్‌లో సాయంత్రం 5 గంటలకు ఫిర్యాదు చేయడంతో నిందితురాలిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి వెంటనే ద ర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్, ఐపీఎస్ ఆదేశాల మే రకు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి పర్యవేక్షణలో రూరల్ సీఐ రహీం పా షా, రూరల్ ఎస్సై విష్ణువర్ధ న్, తలమడుగు ఎస్ ఐ డి. రాధిక, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆదిలాబాద్, తాంసి తదితర ప్రాంతాల్లో విస్తృ తంగా గాలిం పు చర్యలు చేపట్టాయి. బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, రహదారుల సీసీ టీవీ ఫుటేజీలను సేకరించి సాంకేతిక ఆధారాలతో అ న్వేషణ కొనసాగించారు. ఎలాగైనా చిన్నారిని గుర్తించి తల్లిదండ్రులకు చేర్చాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహ జన్ ఐపిఎస్ ఆదేశాల మేర కు, పోలీసుల నిరంతర కృ షి ఫలించి గత రాత్రి 11 గం టలకు ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడలో చిన్నారి ఉన్నట్లు గుర్తించి సురక్షితంగా రక్షించారు. అనంతరం బుదవారం ఉదయం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయంలో జిల్లా ఎస్పీ అ ఖిల్ మహా జన్, ఐపీఎస్ చిన్నారిని ఆమె తల్లిదండ్రు లైనా ఆత్రం జంగు, ఆత్రం కల్పీ బాయి లకు అప్పగించారు. తప్పిపోయిన తమ కుమార్తె తిరిగి క్షేమంగా లభించడంతో చిన్నారి తల్లిదండ్రులు భావోద్వే గానికి గురై జిల్లా ఎ స్పీతో పాటు గాలింపు చర్య ల్లో పాల్గొన్న పోలీసు అధికా రులకు, సిబ్బందికి హృద యపూర్వక కృతజ్ఞతలు తె లిపారు. జిల్లా పోలీసుల త క్షణ స్పందన వల్లే తమ కు మార్తె తిరిగి దక్కిందని పే ర్కొంటూ జీవితాంతం రుణ పడి ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, పిల్లలు కనిపించకపోయినా లేదా అనుమానాస్పద పరిస్థితులు గమనించి నా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్--100కు సమా చారం అందించాలని ప్రజలకు సూచించారు. కిడ్నాప్ చేసిన మహి ళ నిందితురాలు నైతం నాగుబాయి, చట్ట వ్యతిరేకంగా తన వద్ద బాలికను ఉంచుకున్న గుమ్మడి వార్ భారతి (25) సునీల్ అనే మహిళను అరెస్టు చేసినట్లు తెలిపారు. గతంలో ఈ మహిళ భారతి పై, వ్యక్తిపై దాడి చేసిన కేసు, తన కుమార్తెను రిమ్స్‌లో వదిలి పెట్టిన ఘటనలు నమోదైనట్లు తెలిపారు. బాలికను రక్షించడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ రహీం పాషా ఎస్ఐలు రాధిక, విష్ణువర్ధన్, సిబ్బంది లాలు, మనోజ్, శ్రీనివాస్, సాగర్, సంతోష్, మౌనిక, గంగారం, నరేష్, శివకృష్ణ, ప్రతాప్, లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీ వన్ రెడ్డి, తలమడుగు ఎస్ ఐ రాధిక, బాలిక తల్లి దండ్రులు, గ్రామ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా చించోలిలో అవగాహన కార్యక్రమం







**సారంగాపూర్, జూలై 29,ప్రజా జ్యోతి** ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ చించోలి బి పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో పులుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు ప్రిన్సిపాల్ మహేష్ కుమార్, సారంగాపూర్ ఉప అటవీ క్షేత్ర అధికారి ఎం.డి. నజీర్ ఖాన్, నిర్మల్ డిఆర్ఓ సంతోష్ కుమార్ పాల్గొని విద్యార్థులకు పులుల సంరక్షణ, అటవీ సంపద పరిరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు అటవీ శాఖ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి:

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



**బాసర జూలై 29 (ప్రజా జ్యోతి)** జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, రక్షణ చర్యల అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ, జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని వివరించారు. రాబోయే రెండ్రోజులపాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇటీవలి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, వంతెనలు, ఇతర నిర్మాణాల వివరాల ను సమీక్షించారు. దెబ్బతిన్న నిర్మాణ పునరుద్ధరణ పనులు వెంట నే చేపట్టాలని ఆదేశించారు. పశుకాపరులు, మత్స్యకారులు, ఇత ర వ్యక్తులెవరూ వాగులు, చెరువులు, కుంటలు, ఇతర లోతట్టు ప్రాంతాల సమీపంలోకి వెళ్లకుండా అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో వర్షపా తం, చెరువుల నీటిమట్టం వివరాలు ప్రజలకు తెలియజేస్తూ.. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాలు, వరదల ప్రభావం తో కాలానుగుణ ఉంటే వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య శాఖ అధికారులు జాగ్రత్తగా ఉండాల న్నారు. అన్ని మందు లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు, డ్రై డే కార్యక్రమాలు, ఫాగింగ్, ఆయిల్ బాల్స్ వేయడం, దోమ లార్వాలను నాశనం చేసే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందిం చాలని చెప్పారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే వెంటనే పునరుద్ధరించాలని అన్నారు. అధికారులంతా సమన్వ యంతో ఉంటూ ఎటువంటి నష్టం కలుగకుండా చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటే శ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపిఓ శ్రీనివాస్, సిపిఓ గంగారెడ్డి, ఎన్డీఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ మన్మోహన్ యాదవ్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఇతర అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సహకార బ్యాంకు సీఈఓ గా ఆర్.చంద విశ్వేశ్వర్



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** ఆదిలా బాదు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిఈవో గా ఆర్.చంద విశ్వేశ్వర్ నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షాను మర్యా దపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా కలెక్ట ర్ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ, బ్యాంకు కార్యకలాపాలు సమర్థవంతంగా, పారదర్శ కంగా నిర్వహించా లని సూచించారు.

# అంతర్జాతీయ పులుల దినోత్సవం లో భాగంగా సిర్పూర్ (టి)జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ

**సిర్పూర్(టి) అటవీ క్షేత్ర అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వ్యాస రచన,చిత్రలేఖన పోటీ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహు మతులు ప్రధానం**

**ప్రధానోపాధ్యాయులు సదాశివుడు,డిప్యూటీ ఆఫీసర్లు ప్రవీణ్ కుమా ర్,తిరుపతి,అటవీ శాఖ సిబ్బంది,ఉపాధ్యాయు లతో కలిసి మొక్కలు నాటిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్:**







**జూలై 29 సిర్పూర్ (టి) కానిస్టేన్సి కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలో అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అందులో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యం లో ఫారెస్ట్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సదాశివుడు,ఉపాధ్యా యులు, విద్యార్థులతో కలిసి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిర్పూర్ (టి)జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసర చన,చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి ని, విద్యార్థులకు అటవీ క్షేత్ర అధికారి శ్రీనివాస్ బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా పాఠ శాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిప్పడి రేంజ్ ఆఫీసర్లు ప్రవీణ్ కుమార్ తిరుపతి శిక్షణ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు పాఠశాల ఉపాధ్యాయు లు ఫారెస్ట్ వాచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గడువులోగా ఎస్ ఐ ఆర్ డి జిటలైజేషన్ పూర్తి చేయాలి

**రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధి కారి సుదర్శన్ రెడ్డి**

**97.15 శాతం డిజిట లైజేష న్ పూర్తి చేసిన ఆదిలాబాదు జిల్లా**

**బోథ్ నియోజకవర్గంలో వంద శాతం ప్రక్రియ పూర్తి**

**కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇం టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్యుమరేషన్ ఫారాల డిజి టలైజేషన్ ప్రక్రియను నిర్దేశి త గడువులోగా పూర్తిచేయా లని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధి కారులను ఆదేశించా రు. బుధవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన, ఎస్ ఐ ఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రే షనలైజేషన్) పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటలై జేషన్ ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని సూచిం చారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పో లింగ్ కేంద్రాల్లో నమోదై ఉం టే, వారిని సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చేలా రేష నలైజేషన్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాలని ఆదేశిం చారు. పెండింగ్‌లో ఉన్న ప నులను గడువులోగా పూర్తి చేసి నివేదికలు సమర్పించా లని, ఖచ్చితమైన ఓటరు జాబితాల తయారీలో అధి కారులు బాధ్యతాయు తంగా వ్యవహరించాలని స్ప ష్టం చేశారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పా ల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ ఐ ఆర్ డిజిట లైజేషన్ ప్రక్రియ 97.15 శాతం పూర్త యిందని తెలిపారు. మిగిలి న ప్రక్రియను పూర్తి చేసేందు కు చర్యలు చేపట్టినట్లు చె ప్పారు. బోథ్ అసెంబ్లీనియో జకవర్గంలో డిజిటలై జేషన్ వంద శాతం, ఆదిలాబాదు నియోజకవర్గంలో 98.15 శాతం పూర్తయిందని వెల్ల డించారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధన లకు అనుగుణంగా పకడ్బం దీగా అమలు చేస్తామని తె లిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం స మావేశాలు నిర్వహిస్తూ ఎస్ ఐఆర్ ప్రక్రియపై పూర్తి వివ రాలు తెలియజేయడంతో పాటు వారి సందేహాలను నివృత్తి చేస్తున్నామని పేర్కొ న్నారు. అర్హులైన ప్రతి ఓట రు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా అన్ని రాజకీ య పార్టీల సూచనలు, అభి ప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి పారద ర్శకతతో ఎస్ఐఆర్ ప్రక్రియ ను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్ట ర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చి త్రు, డీఆర్వో స్రవంతి, ఆర్ డీఓ జగదీశ్వర్ రావు, ఎన్ని కల విభాగం పర్యవేక్షకురా లు నలంద ప్రియా, ఇతర అ ధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు.

## ధర్మారం సోన్ మార్గానికి బ్రేక్ కొట్టుకు పోయిన వంతెన

**లక్ష్మణ చాంద, జూలై 29 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండలంలోని ధర్మారం గ్రామం మీదుగా సోన్ వెళ్లే రహదారిపై నిర్మించిన వంతెన కురుస్తున్న వర్షానికి భారీ వరద తో వంతెన తెగిపోయింది. వంతెన తెగిపోవడంతో ముందస్తు జాగ్రత్తగా ప్రమాదాలు జరగకుండా లక్ష్మణ చాంద ఎస్సై జి శ్రావణి వారి పోలీసులతో వంతెన మార్గానికి వెళ్లి బుధవారం రోజున వంతెన మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు.




## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సర్పంచ్ కూనేరు భూమన్న



**సారంగాపూర్, జులై 29,ప్రజా జ్యోతి** భారీ వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కూనేరు భూమన్న సూచించారు. అవసరం లేకుండా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అలాగే కరెంట్ సమస్యలు తలెత్తితే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, వాగులు, కాలువలు, నీటితో నిండిన ప్రాంతాలను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ప్రజలు అధికారుల సూచనలు పాటిస్తూ తమ కుటుంబ సభ్యుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. "మీ అప్రమత్తతే మీ కుటుంబానికి రక్షణ" అని సర్పంచ్ కూనేరు భూమన్న తెలిపారు.

## సమన్వయంతో పని చేస్తూ ప్రగతిని సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** సమన్వయంతో పనిచేస్తూ గ్రామాలను ఆదర్శ గ్రామా లుగా తీర్చి దిద్దుకోవాలనని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలు పునిచ్చారు. బుధవారం జి ల్లా కేంద్రంలోని గ్రామీణ ఎం పీడీవో కార్యాలయంలో ని ర్వహించిన మండల పరిష త్ ప్రత్యేక సమావేశానికి ఆ యన ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధి కారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల ను ఆదర్శ గ్రామా లుగా తీర్చి దిద్దుకోవాలనని అన్నారు. గ్రామీణ ప్రాంతా ల్లో తడి, పొడి, శానిటరీ, హా నికరం అనే 4 రకాల చెత్తను వేర్వేరుగా సేకరించేలా ట్రాక్ట ర్లలో మార్పులు చేసి, సెగ్రిగే షన్ షెడ్లలో బిన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో 'న్యూట్రీ గార్డెన్స్' పెంపకానికి నిధులు కేటాయించడం జరుగుతుందని, పీఎం పోషణ్ నాణ్య తను పెంచాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కింద గుడిసెల నిర్వాసితులందరికీ మంజూరు ఇవ్వాలని, ప్రతి నియోజకవర్గానికి 500 స్లా బ్ రీప్లేస్‌మెంట్లు పూర్తి చే యాలని స్పష్టం చేశారు. స్థ ల సమస్యల వల్ల ఆగిన జీ పీ, వీవో, అంగన్‌వాడీ భవ నాల నిర్మాణాలను ఎం ఆర్ ఓ, ఎంపీడీఓ లు సమన్వ యంతో పరిష్కరించాల న్నారు. నాన్-డీఎస్ రైతు లకు ఎరువుల లభ్యత, క్రాప్ బుకింగ్, భూగర్భ జలాల పెంపకానికి ఇంకుడు గుంత ల నిర్మాణం, ఆయిల్ పామ్ లాంటి లాభదాయక పంట ల వైపు రైతులను ప్రోత్స హించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే శంలో ఆదిలాబాదు మార్కె ట్ కమిటి చైర్మన్ బి.శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పంచాయతీ, మండల ప్రత్యేక అధికారి రమేష్, ఆదిలాబాదు గ్రామీ ణా మండలం ఎంపీడీవో వంశీకృష్ణ, ఎంఆర్ఓ గోవిం ద్, ఎంపిఓ ఆనంద్, ఇతర అధికారులు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫారాల పంపిణీ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)**జిల్లాలోని పాఠశాల విద్యా ర్థులకు అందజేసే యూని ఫామ్ల కుట్టు ప్రక్రియను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదే శించారు. బుధవారం స్థానిక ఆదిలాబాదు గ్రామీణ మం డల పరిషత్ కార్యాలయం నుండి యూనిఫామ్ల కు ట్టు ప్రక్రియ, పంపిణీ పై సం బంధిత శాఖల అధికారుల తో 'గూగుల్ మీట్' ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వి ద్యార్థుల యూని ఫామ్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశా రు. మహిళా స్వయం సహా యక సంఘాల సమన్వ యంతో కుట్టు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మండల, క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి పాఠశా ల ల్లోని ప్రతి విద్యార్థికి ఒక జ త యూనిఫాం పంపిణీ పూ ర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేజీబీవీ వి ద్యార్థినులకు రెండు జతల యూనిఫారాలను, మహా త్మా జ్యోతిబా పూలే, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల వి ద్యార్థులకు ఒక జత యూ నిఫారాలను ఈ నెల 31 నా టికి ఖచ్చితంగా అందించి, ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. యూనిఫారాల సై జులలో ఆల్టరేషన్లు అవస రమైతే, విద్యార్థులకు ఏమా త్రం ఇబ్బంది కలగకుండా ప్ర తి పాఠశాల వద్ద స్వయం సహాయక బృందాల దర్జీల ను అందుబాటులో ఉంచా లని సూచించారు. విధుల్లో అజాగ్రత్త, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలె క్టర్ హెచ్చరించారు.ఈ స మావేశంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి రవీందర్, మెప్మా పీడీ రాజు, జిల్లా వి ద్యశాఖాధికారి మాధవి, డి ఎంసి శ్రీనివాస్, టిఎంసి భాగ్యలక్ష్మి, ఆర్సిఓలు, జి ల్లా సహకార అధికారులు, సెక్టోరల్ అధికారులు, కెజిబి వి సెక్టోరల్ అధికారులు, ఎ పిఎంలు, కమ్యూనిటీ ఆర్గనై జర్లు, కమ్యూనిటీ కోఆర్డినే టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

# ఐదేళ్లలో 100 శాతం పెరిగిన బిలీయనర్లు

**న్యూఢిల్లీ :** భారతదేశంలోని అత్యంత సంపన్నుల క్లబ్ ఇప్పుడు మరింత రద్దీగా మారింది. పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పంచుకున్న డేటా ప్రకారం, అసెస్మెంట్ ఇయర్ 2025-26లో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక ఆదాయాన్ని నివేదించిన వ్యక్తుల సంఖ్య 576కి పెరిగింది. ఒజ 2024-25లో ఇదే సంఖ్య 415గా ఉంది. దేశంలో బిలియనీర్ల సంఖ్యలో పెరుగుదలను ప్రభుత్వం గమనించిందా అనే ప్రశ్నకు సమాధానంగా, ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఒక లిఖితపూర్వక సమాధానంలో ఈ గణాంకాలను అందించారు.కొన్నేళ్లుగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందింది. స్టాక్ మార్కెట్ అనూహ్యంగా పుంజుకోవడం, స్టార్టప్ల విస్తరణ, కొత్త కర్మాగారాలు, పరిశ్రమలలో పెట్టుబడులు, డిజిటల్ వ్యాపారాల విస్తరణ, పెరుగుతున్న కార్పొరేట్ లాభాల ప్రభావం ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తోంది. దీనికి అత్యంత స్పష్టమైన నిదర్శనం పార్లమెంటులో ప్రభుత్వం ఇటీవల గణాంకాలను సమర్పించింది.ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకారం, 2025-26 అసెస్మెంట్ సంవత్సరంలో 576 మంది వ్యక్తులు తమ ఆదాయపు పన్ను రిటర్న్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించారు. ఐదు సంవత్సరాల క్రితం 2021-22లో ఈ సంఖ్య కేవలం 142 మాత్రమే. అంటే ఐదేళ్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ సంపాదించే వ్యక్తుల సంఖ్య దాదాపు నాలుగు రెట్లు పెరిగింది. ఐటీఆర్లలో రూ.100 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ వార్షిక స్థూల ఆదాయాన్ని ప్రకటించిన వ్యక్తులను మాత్రమే ప్రభుత్వం లెక్కించింది.

రూ.100 కోట్లకుపైబడిన ఆదాయం ఉన్నవారు
2021-22 ఆర్థిక సంవత్సరంలో 142 మంది
2022-23లో 205 మంది
2023-24లో 395 మంది
2024-25లో 415 మంది
2025-26లో 576 మంది

ఇది కేవలం ఒక సంఖ్య మాత్రమే కాదు, భారతదేశంలో వేగంగా జరుగుతున్న సంపద సృష్టికి ఇది ఒక సంకేతం. అలాగే ఇది ఆదాయపు పన్ను పరిధిని కూడా బలోపేతం చేస్తుంది.పార్లమెంటులోని ప్రశ్న 'బిలియనీర్ల'ను ప్రస్తావించినప్పటికీ, బిలియనీర్కు తమ వద్ద అధికారిక నిర్వచనం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## పాపం... సీఎస్...

## గెస్ట్ హౌస్, బంధువుల ఇళ్లలో మకాం...

**హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత అధికార పదవి అయిన చీఫ్ సెక్రటరీ హోదా ఎంతో గౌరవప్రదమైనది మరియు కీలకమైనది. వివిధ ప్రభుత్వ విభాగాలన్నింటికీ అధిపతిగా వ్యవహరించే సీఎస్, ముఖ్యమంత్రి అందుబాటులో లేనప్పుడు కీలక నిర్ణయాలు తీసుకునే బాధ్యతను నిర్వహిస్తారు. అయితే, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజుకు ప్రస్తుతం అధికారిక నివాసం అందుబాటులో లేకపోవడం సచివాలయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సుదీర్ఘకాలం కేంద్ర సర్వీసుల్లో సేవలందించిన ఆయనకు హైదరాబాద్ నగరంలో సొంతిల్లు లేదు. దీంతో ఈ నెల 1వ తేదీన సీఎస్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఆయనకు నివాస ఇబ్బందులు తప్పడం లేదు. మొదట్లో బంధువుల ఇళ్లలో తలదాచుకున్న ఆయన, ప్రస్తుతం లోక్భవన్ సమీపంలోని దిల్ఖుషా గెస్ట్ హౌజ్కు మారవలసి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వానికి అన్నీ తానై వ్యవహరించే ముఖ్య కార్యదర్శికి సరైన వసతి కరువవడం, తాత్కాలిక గెస్ట్ హౌజ్లలో కాలం వెళ్లదీయాల్సి రావడం పరిపాలనా వర్గాలను విస్మయానికి గురిచేస్తోంది.ప్రభుత్వం అధికారికంగా చీఫ్ సెక్రటరీ కోసం హైదరాబాద్లోని కుందన్బాగ్లో ఒక విశాలమైన బంగళాను నిర్మించి కేటాయించింది. రాష్ట్రం ఏర్పడిన తొలి రోజుల్లో రాజీవ్శర్మ, ఆ తర్వాత ఎస్కే జోషి వంటి సీనియర్ అధికారులు ఈ అధికారిక నివాసంలోనే తమ కుటుంబాలతో కలిసి నివసించారు. అయితే ఆ తర్వాత వచ్చిన సోమేశ్ కుమార్ అత్తాపూర్లోని తన సొంతింట్లో ఉండగా, శాంతికుమారి ప్రశాసన్ నగర్లోని స్వగృహంలో ఉన్నారు. ఆ తరువాత బాధ్యతలు నిర్వర్తించిన రామకృష్ణారావు కూడా ఈ బంగళాను ఉపయోగించలేదు. ఇలా దాదాపు ఐదారేండ్లుగా ఈ అధికారిక క్వార్టర్ ఖాళీగా ఉండటంతో, దాన్ని ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన క్యాంప్ ఆఫీసు అవసరాల కోసం వాడుకుంటున్నారు. ప్రస్తుతం ఆ బంగళాలో మంత్రికి సంబంధించిన మినిస్టీరియల్ సిబ్బంది ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంత్రులందరికీ ప్రత్యేకంగా క్వార్టర్లు కేటాయించినప్పటికీ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాటిని తీసుకోకుండా సొంతింట్లో ఉంటున్నారు.మంత్రులకు ప్రభుత్వం నివాస వసతులు కల్పించినప్పటికీ, కేటాయించిన క్వార్టర్లలో కాకుండా ఇతర అధికారిక భవనాలను తమ అవసరాలకు వాడుకోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కుందన్బాగ్లోని సీఎస్ బంగళా గత ఐదేళ్లుగా ఖాళీగా ఉండటంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దానిని ఆక్రమించుకున్నట్లుగా పరిస్థితి తయారైంది.


## యూనిఫారాల పంపిణీ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 29, (ప్రజా జ్యోతి)** జిల్లాలోని పాఠశాల విద్యా ర్థులకు అందజేసే యూని ఫామ్ల కుట్టు ప్రక్రియను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రా జర్షిషా అధికారులను ఆదే శించారు. బుధవారం స్థానిక ఆదిలాబాదు గ్రామీణ మం డల పరిషత్ కార్యాలయం నుండి యూనిఫామ్ల కు ట్టు ప్రక్రియ, పంపిణీ పై సం బంధిత శాఖల అధికారుల తో 'గూగుల్ మీట్' ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ వి ద్యార్థుల యూని ఫామ్ల పంపిణీలో ఎలాంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశా రు. మహిళా స్వయం సహా యక సంఘాల సమన్వ యంతో కుట్టు పనులను త్వరగా పూర్తి చేయాలన్నా రు. మండల, క్షేత్రస్థాయి అధికారులు నిరంతరం ప ర్యవేక్షిస్తూ పనుల్లో పురోగతి సాధించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 నాటికి పాఠశా ల ల్లోని ప్రతి విద్యార్థికి ఒక జ త యూనిఫాం పంపిణీ పూ ర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేజీబీవీ వి ద్యార్థినులకు రెండు జతల యూనిఫారాలను, మహా త్మా జ్యోతిబా పూలే, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ గురుకుల వి ద్యార్థులకు ఒక జత యూ నిఫారాలను ఈ నెల 31 నా టికి ఖచ్చితంగా అందించి, ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. యూనిఫారాల సై జులలో ఆల్టరేషన్లు అవస రమైతే, విద్యార్థులకు ఏమా త్రం ఇబ్బంది కలగకుండా ప్ర తి పాఠశాల వద్ద స్వయం సహాయక బృందాల దర్జీల ను అందుబాటులో ఉంచా లని సూచించారు. విధుల్లో అజాగ్రత్త, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలె క్టర్ హెచ్చరించారు.ఈ స మావేశంలో జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి రవీందర్, మెప్మా పీడీ రాజు, జిల్లా వి ద్యశాఖాధికారి మాధవి, డి ఎంసి శ్రీనివాస్, టిఎంసి భాగ్యలక్ష్మి, ఆర్సిఓలు, జి ల్లా సహకార అధికారులు, సెక్టోరల్ అధికారులు, కెజిబి వి సెక్టోరల్ అధికారులు, ఎ పిఎంలు, కమ్యూనిటీ ఆర్గనై జర్లు, కమ్యూనిటీ కోఆర్డినే టర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.


## కోమటిపల్లి ఆటవీ ప్రాంతంలో

## భారీ సుడిగాలులు.. నేలకొరిగిన చెట్లు

**ములుగు :** ములుగు జిల్లా మంగపేట మండలం కోమటిపల్లి అటవీ ప్రాంతంలో భారీ పెద్ద సుడిగాలులు విధ్వంసం సృష్టించాయి. వర్షంతో సహా టోర్నడో తరహాలో సుడిగాలులు కలవరం లేపాయి. ఫలితంగా అటవీ ప్రాంతం తో పాటు రోడ్డుపైనా విరిగి పలు చెట్లు పడిపోయాయి. రెండేళ్ల క్రితం మేడారం అడవుల్లో వచ్చిన సుడిగాలుల తరహాలోనే వచ్చిన సుడిగాలులతో అటవీ ప్రాంతంలో పెద్ద మొత్తంలో చెట్లు కూలిపోయాయి. వర్షం తో పాటు రాత్రి కావడంతో ఎన్ని చెట్లు విరిగి పడ్డాయో ఇప్పుడు చెప్పలేమని అటవీ శాఖ అధికారులు అంటున్నారు. పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామన్నారు.

## గండిపేట్ సమీపంలో రోడ్డు ప్రమాదం:

## ఇద్దరు మృతి

**రంగారెడ్డి :** గండిపేట సమీపంలోని కొల్లూరు నియోపోలిస్ 1 ఏ ఎగ్జిట్ వద్ద నిలిపి ఉంచిన లారీని కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్ సురేందర్ (19), విద్యార్థిని ప్రణీత రెడ్డి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు బొమ్మలరామారం మండలానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రణీత రెడ్డి ఏస్ కళాశాల (ఎల్.బి. నగర్)లో ఇంజనీరింగ్ తృతీయ సంవత్సరం చదువుతోంది. పోలీసులు సమాచారం అందుకుని సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.